RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

TELANGANA RISING 2047

సంపుటి :12 సంచిక : 156 | శనివారం17 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## పునర్విభజన బిల్లుపై కేంద్రం

# కసరత్తు..

### ప్రత్యేక సమావేశం దిశగా అడుగులు..?



ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లుల ఆమోదం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించే అంశంపై కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ బిల్లులకు అవసరమైన మద్దతు కూడగట్టేందుకు ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక సమావేశం నిర్వహణపై కేంద్రం కసరత్తు చేస్తోందని, త్వరలోనే సమావేశ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం.

కాగా, మహిళా రిజర్వేషన్ల అమలుతో పాటు లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను ఏప్రిల్ 17న కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే, ఆ బిల్లుకు అవసరమైన మద్దతును కూడగట్టడంలో కేంద్రం విఫలమైంది.



### వాళ్లంతా నీ స్నేహితులే కదా..

## రాహుల్ గాంధీకి ఖర్గే చురకలు..

కాంగ్రెస్ పార్టీని వీడిన నాయకులపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఖర్గే సరదాగా స్పందించారు. మాజీ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, గులాం నబీ ఆజాద్ వంటి నాయకుల పేర్లను ప్రస్తావిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యల సందర్భంగా ఈ ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. కాంగ్రెస్ నుంచి వెళ్లిపోయిన ఆ నేతలంతా ఒకప్పుడు రాహుల్ గాంధీకి స్నేహితులేనని గుర్తుచేస్తూ ఖర్గే చమత్కరించారు యువజన కాంగ్రెస్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ)కు చెందిన సుమారు 60 మంది కార్యకర్తలతో రాహుల్ గాంధీ గురువారం సమావేశమయ్యారు.

2



### ఎలాన్ మస్క్‌పై ఒవైసీ ఫైర్..

## భారత్‌ను విదేశీయులు శాసించలేరని వ్యాఖ్య

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని తాము ఎంతగానో వ్యతిరేకిస్తున్నప్పటికీ, ఒక విదేశీ బిలియనీర్ భారత్ అంతర్గత విధానాలను, రాజకీయ నిర్ణయాలను ప్రశ్నించడాన్ని లేదా శాసించడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. స్టార్‌లింక్ వాణిజ్య కార్యకలాపాల ప్రారంభంపై టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కేంద్ర ప్రభుత్వం మధ్య నడుస్తున్న వివాదంపై ఒవైసీ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

2

### డిండి ఎత్తిపోతల పథకాన్ని

## రద్దు చేయాలి.. లేదంటే పోరాటం తప్పదు: డీకే అరుణ



2

పాలమూరు రైతుల నోట్లో మట్టికొట్టేలా డిండికి పాలమూరు లిఫ్ట్ నీటిని తరలించాలని చూస్తున్నారని ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఈరోజు(శుక్రవారం) పాలమూరు-రంగారెడ్డి పెండింగ్ ప్రాజెక్ట్‌లపై భారతీయ జనతా పార్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు మేలు చేయని సీఎం కూర్చీ రేవంత్ రెడ్డికి ఎందుకని ప్రశ్నించారు.



2

## పోటీకి భయపడేది లేదు.. మస్క్‌కు రిలయన్స్ కౌంటర్

## సింగరేణి కార్మికులు చనిపోతే పట్టించుకోని కేసీఆర్: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

సింగరేణి సంస్థపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య వాడివేడిగా మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విరుచుకుపడ్డారు.



2




2

### ఢిల్లీలో నిరసనలు..వ్యాపార

## నష్టాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనలు, నిరసనల కారణంగా వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. సీజేపీ తలపెట్టిన నిరసనల నేపథ్యంలో సెంట్రల్ పార్క్‌ను మూసివేయాలని న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (చీణవీజ) ఆదేశాలు జారీ చేయడం, దీనివల్ల భారీగా వ్యాపార నష్టాలు వస్తాయని ఢిల్లీ ఐరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ కోర్టును ఆశ్రయించింది.

### నన్ను కిరాయి మనుషులతో కేటీఆర్

## తిట్టిస్తున్నారు.. కవిత ధ్వజం

మాజీ మంత్రి కేటీఆర్ సింగరేణి సభలో కార్మికుల సమస్యల కంటే రాజకీయాలే ఎక్కువగా మాట్లాడారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఆయనకు సింగరేణి సమస్యలు తెలియదని ఎద్దేవా చేశారు.

ఈరోజు (శుక్రవారం) హైదరాబాద్‌లో మీడియాతో కవిత మాట్లాడారు. పోరాటం చేయాల్సిన బీఆర్ఎస్ సభలు పెట్టి షో ఆఫ్ చేస్తోందని సెటైర్లు గుప్పించారు. అది కార్మిక గర్జన కాదని.. కేటీఆర్ గర్జన అని వ్యంగ్యంగా మాట్లాడారు.



2

# పునర్విభజన బిల్లుపై కేంద్రం కసరత్తు..



## ప్రత్యేక సమావేశం దిశగా అడుగులు..?

న్యూఢిల్లీ:

ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లుల ఆమోదం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించే అంశంపై కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ బిల్లులకు అవసరమైన మద్దతు కూడగట్టేందుకు ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక సమావేశ నిర్వహణపై కేంద్రం కసరత్తు చేస్తోందని, త్వరలోనే సమావేశ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. కాగా, మహిళా రిజర్వేషన్ల అమలుతో పాటు లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు–2026ను ఏప్రిల్ 17న కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే, ఆ బిల్లుకు అవసరమైన మద్దతును కూడగట్టడంలో కేంద్రం విఫలమైంది. మరోవైపు, నీట్ పేపర్ లీక్‌పై ప్రతిపక్షాల నిరసనలు, విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వ చర్యల నేపథ్యంలో వర్షాకాల సమావేశాల్లో బిల్లులను తిరిగి ప్రవేశపెట్టాలన్న కేంద్రం ప్రయత్నాలు ముందుకు సాగలేదు. దీంతో ఈ ప్రతిపాదనలను మరోసారి పార్లమెంట్ ముందుకు తీసుకురావాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇందుకోసం తనకు మద్దతిచ్చే పార్టీల సంఖ్యను పెంచుకునేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు 22 మంది ఎంపీలు ఉన్న డీఎంకేతో కేంద్రం చర్చలు జరుపుతోందని సమాచారం. అలాగే, మరికొన్ని చిన్న పార్టీలతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మరోవైపు, అక్టోబర్ 26, 27 తేదీల్లో పార్లమెంట్‌లో 12వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం జరగనుంది. ఈ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తేదీలను ఖరారు చేసే అవకాశం ఉంది. ఒకవేళ ప్రత్యేక సమావేశాల నిర్వహణపై కేంద్రం నిర్ణయం తీసుకుంటే ఇండియా కూటమి ఏ విధంగా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారనుంది.

## వాళ్లంతా నీ స్నేహితులే కదా.. రాహుల్ గాంధీకి ఖర్గే చురకలు..

ఇంటర్నెట్ డెస్క్:

కాంగ్రెస్ పార్టీని వీడిన నాయకులపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఖర్గే సరదాగా స్పందించారు. మాజీ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, గులాం నబీ ఆజాద్ వంటి నాయకుల పేర్లను ప్రస్తావిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యల సందర్భంగా ఈ ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. కాంగ్రెస్ నుంచి వెళ్లిపోయిన ఆ నేతలంతా ఒకప్పుడు రాహుల్ గాంధీకి స్నేహితులేనని గుర్తుచేస్తూ ఖర్గే చమత్కరించారు యువజన కాంగ్రెస్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ)కు చెందిన సుమారు 60 మంది కార్యకర్తలతో రాహుల్ గాంధీ గురువారం సమావేశమయ్యారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో యువ కార్యకర్తలతో రాహుల్ మాట్లాడారు. కాంగ్రెస్‌ను వీడిన నాయకుల గురించి మాట్లాడుతూ.. పిరికివాళ్లు, స్వార్థపరులు పార్టీని విడిచిపెట్టారని, ఇప్పుడు పార్టీలో మిగిలింది సింహాలేనని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇందుకు ఉదాహరణగా జ్యోతిరాదిత్య సింధియా, గులాం నబీ ఆజాద్ పేర్లను ప్రస్తావించారు. రాహుల్ వ్యాఖ్యలపై ఖర్గే సరదాగా స్పందించారు. పార్టీని వీడిన నాయకులంతా గతంలో రాహుల్ గాంధీ స్నేహితులేనని వ్యాఖ్యానించారు . దీంతో అక్కడ నవ్వులు విరిశాయి. ఖర్గే వ్యాఖ్యకు రాహుల్ గాంధీ స్పందిస్తూ.. సింధియా తన స్నేహితుడు కాదని అన్నారు. రాజకీయాల్లో పైకి స్నేహితులుగా కనిపించే వారు నిజమైన స్నేహితులు కాకపోవచ్చని, శత్రువులుగా కనిపించే వారు కూడా నిజమైన శత్రువులు కాకపోవచ్చని రాహుల్ వ్యాఖ్యానించారు. రాజకీయ సంబంధాలను అంచనా వేయడం అంత సులభం కాదని పేర్కొన్నారు.

## ఎలాన్ మస్క్‌పై ఒవైసీ ఫైర్.. భారత్‌ను విదేశీయులు శాసించలేరని వ్యాఖ్య

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని తాము ఎంతగానో వ్యతిరేకిస్తున్నప్పటికీ, ఒక విదేశీ బిలియనీర్ భారత్ అంతర్గత విధానాలను, రాజకీయ నిర్ణయాలను ప్రశ్నించడాన్ని లేదా శాసించడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. స్టార్‌లింక్ వాణిజ్య కార్యకలాపాల ప్రారంభంపై టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కేంద్ర ప్రభుత్వం మధ్య నడుస్తున్న వివాదంపై ఒవైసీ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

మోదీని వ్యతిరేకిస్తాం.. కానీ విదేశీయుల జోక్యం సహించం

'మేము ఎప్పుడూ నరేంద్ర మోదీకి వ్యతిరేకమే, భవిష్యత్తులోనూ వ్యతిరేకంగానే ఉంటాం. కానీ, ఎలాన్ మస్క్ లాంటి వ్యక్తి మన భారతదేశం గురించి, మన ప్రధాని గురించి ఇలాంటి వ్యాఖ్యలు ఎలా చేయగలడు?' అని ఒవైసీ ప్రశ్నించారు. ఒక 'గోరా' (తెల్ల జాతీయుడు) వచ్చి మన దేశాన్ని ఎలా నడపాలో డిక్టేట్ చేస్తాడా? అని మండిపడ్డారు. ఎల్లప్పుడూ జాతీయవాదం గురించి మాట్లాడే బీజేపీ, మోదీ ప్రభుత్వం.. ఒక శక్తివంతమైన విదేశీ వ్యాపారవేత్త దేశ నిర్ణయాధికారాన్ని సవాల్ చేసినప్పుడు ఎందుకు మౌనంగా ఉంటోందని ఒవైసీ నిలదీశారు. బీజేపీకి 'గోరచర్మం' (తెల్లని చర్మం) పట్ల ఎందుకంత భయమని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. భారతీయ కార్మికులు, పౌరుల ప్రయోజనాలే దేశానికి ప్రథమ ప్రాధాన్యత కావాలని స్పష్టం చేశారు.

### అమెరికా వైఖరిపై విమర్శ

భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులు తగ్గించాలని అమెరికా ఒత్తిడి తెస్తోందని, కానీ అమెరికా మాత్రం స్వయంగా రష్యన్ ఇంధన ఉత్పత్తులను కొనుగోలు చేస్తోందని ఒవైసీ ఎత్తిచూపారు.

### కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భిన్నమైన స్పందన

మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ (ఘుప్త్రబశ్రీ +ఘుఅస్త్రఅ) ఇదే అంశంపై భిన్నమైన వైఖరిని ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ఎలాన్ మస్క్.. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేయగా, రాహుల్ గాంధీ దానికి స్పందిస్తూ ఎక్స్ (శ) వేదికగా 'భారత్‌కు స్వాగతం ఎలాన్.. మరొకరిని కనుగొనే వరకు వేచి చూడండి' అంటూ పరోక్షంగా గౌతమ్ అదానీని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. దీనికి మస్క్ కూడా స్పందించడం రాజకీయంగా దుమారం రేపింది. అయితే, రాహుల్ గాంధీ కార్పొరేట్ అనుకూల విధానాలపై విమర్శలు గుప్పించేందుకు ఈ వివాదాన్ని వాడుకోగా.. అసదుద్దీన్ ఒవైసీ మాత్రం దీనిని దేశ సార్వభౌమత్వం, జాతీయ గౌరవానికి సంబంధించిన అంశంగా మలచడం గమనార్హం.

## ఢిల్లీలో నిరసనలు..వ్యాపార నష్టాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్:

దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనలు, నిరసనల కారణంగా వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. సీజేపీ తలపెట్టిన నిరసనల నేపథ్యంలో సెంట్రల్ పార్క్‌ను మూసివేయాలని న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (చీణవీజ) ఆదేశాలు జారీ చేయడం, దీనివల్ల భారీగా వ్యాపార నష్టాలు వస్తాయని ఢిల్లీ ఐరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (జజీ×) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. వ్యాపారాలకు ఎటువంటి అక్రమ అంతరాయం కలిగినా కోర్టు జోక్యం చేసుకుంటుందని స్పష్టం చేసింది. అయితే, ఈ తరుణంలో తక్షణ ఉత్తర్వులు జరపడానికి నిరాకరించిన కోర్టు, తదుపరి విచారణను అక్టోబర్ చివరి వారానికి వాయిదా వేసింది. పండుగ, పెళ్లిళ్ల సీజన్ కావడంతో వ్యాపారాలు మూతపడితే చిన్న వ్యాపారులు, చిరు వ్యాపారులు, హమాలీల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది కన్నాట్ ప్లేస్ మార్కెట్‌లో ఒక్క రోజు నిరసనల వల్ల సుమారు రూ. 200 కోట్ల వ్యాపారం దెబ్బతింటుందని, అక్టోబర్ 10 నుంచి ఇప్పటివరకు వర్తకులు రూ. 2,000 కోట్ల నష్టాన్ని చవిచూశారని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వర్తకులు ప్రధానంగా మూడు డిమాండ్లను కోర్టు ముందుంచారుఅక్టోబర్ 2026 నుంచి జనవరి 2027 వరకు ప్రధాన మార్కెట్లలో రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలి. నిరసనల కోసం వాణిజ్య ప్రాంతాలకు దూరంగా ప్రత్యేక ప్రదేశాలను కేటాయించాలి. నిరసన హక్కును, వ్యాపారాల హక్కులను సమతుల్యం చేసేలా ఒక ఎస్ఓపీని రూపొందించాలి. మరోవైపు, వ్యాపారుల ఆందోళనలపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే స్పందిస్తూ.. శాంతియుత నిరసనల వల్ల వ్యాపారాలు నష్టపోరని, ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలు నిలిపివేసి, రవాణాను నియంత్రించి నగరాన్ని యుద్ధభూమిలా మార్చడం వల్లే నష్టాలు వస్తున్నాయని ఎక్స్ వేదికగా విమర్శించారు. ఏది ఏమైనప్పటికీ, పండుగ సీజన్‌లో ఈ నిరసనల అంశం ఢిల్లీ వర్తక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

## డిండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలి.. లేదంటే పోరాటం తప్పదు: డీకే అరుణ

మహబూబ్‌నగర్,

పాలమూరు రైతుల నోట్లో మట్టికొట్టేలా డిండికి పాలమూరు లిఫ్ట్ నీటిని తరలించాలని చూస్తున్నారని ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఈరోజు(శుక్రవారం) పాలమూరు– రంగారెడ్డి పెండింగ్ ప్రాజెక్టలపై భారతీయ జనతా పార్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు మేలు చేయని సీఎం కూర్చీ రేవంత్ రెడ్డికి ఎందుకని ప్రశ్నించారు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డిజైన్ మార్పు వల్ల మోసం జరుగుతుందని అన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి కేసీఆర్.. ఆర్డీఎస్‌కు చేసిందేమీ లేదని ఎంపీ విమర్శించారు. పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై, పెండింగ్ ప్రాజెక్టులపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. డిండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలని.. లేదంటే జిల్లాలో పెద్దఎత్తున బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఎంపీ డీకే అరుణ హెచ్చరించారు.

## సింగరేణి కార్మికులు చనిపోతే పట్టించుకోని కేసీఆర్: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

జగిత్యాల,

సింగరేణి సంస్థపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య వాడివేడిగా మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విరుచుకుపడ్డారు. శుక్రవారం జగిత్యాలలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికులు చనిపోతే కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. మీ ప్రభుత్వ హయాంలో ఒక్క సింగరేణి గనిని అయినా పరిశీలించారా? అంటూ ఆ పార్టీ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణికి గడ్డం పెంచుకుని వస్తే లాభం ఏమిటీ అని కేటీఆర్‌ను ఆయన నిలదీశారు. కేసీఆర్‌ను జగిత్యాల మాజీ ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి తిట్టినట్లు ఎవరూ తిట్టలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో లక్ష కోట్ల రూపాయిల అవినీతి జరిగిందని గతంలో జీవన్ రెడ్డి ఆరోపించ లేదా? అని గుర్తు చేశారు. అంతేకాదు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను జీవన్ రెడ్డి దెయ్యం, భూతం అని అభివర్ణించారని వివరించారు. ఇక హోం మంత్రిని కేసీఆర్ గేటు బయటే ఆపేశారని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలను తమ సీఎం రేవంత్ రెడ్డి విమానంలో పక్కన కూర్చోబెట్టుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డికి ఉన్న తేడా ఇదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు.

## పోటీకి భయపడేది లేదు.. మస్క్‌కు రిలయన్స్ కౌంటర్

ఇంటర్నెట్ డెస్క్:

భారత మార్కెట్లో స్టార్‌లింక్ సంస్థ ప్రవేశించకుండా కొందరు బడా వ్యాపారవేత్తలు అడ్డుకుంటున్నారంటూ టెస్లా చేసిన వ్యాఖ్యలకు రిలయన్స్ గట్టిగా బదులిచ్చింది. పోటీకి తామెప్పుడూ రేడీ అని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రధాని ముఖేశ్ అంబానీ అంటూ నేరుగా మస్క్ పోస్టు పెట్టిన నేపథ్యంలో రిలయన్స్ ఘాటు కౌంటర్ ఇచ్చింది. భారత మార్కెట్, తమ సంస్థలపై ఇటీవల వినిపించిన కొన్ని కామెంట్స్ నేపథ్యంలో వాస్తవాలను తెలియజేస్తున్నామని రిలయన్స్ తన ప్రకటనలో పేర్కొంది. ప్రజల జీవితాలను మెరుగుపరిచే విదేశీ సంస్థలు, టెక్నాలజీలను భారత్ ఎల్లప్పుడూ స్వాగతిస్తుందని స్పష్టం చేసింది. అలాంటి దేశంలో తమ సంస్థ అభివృద్ధి చెందిందని వివరించింది. అయితే, గతంలో భారత ప్రభుత్వం పేర్కొన్నట్టు విదేశీ సంస్థలైనా స్వదేశీ సంస్థలైనా చట్టాలకు కట్టుబడి ఉండాలని పేర్కొంది. తాము కూడా శాటిలైట్ ఇంటర్నెట్ సేవల అనుమతుల కోసం వేచి చూస్తున్న విషయాన్ని మర్చిపోవద్దని చెప్పింది. తాము మార్కెట్లో పోటీకి ఏనాడూ భయపడలేదని రిలయన్స్ స్పష్టం చేసింది. టెలికం రంగంలో అత్యంత పోటీ ఉన్న సమయంలో తాము మార్కెట్లో ప్రవేశించిన విషయాన్ని గుర్తు చేసింది. 10 ఏళ్లల్లో 53 కోట్ల మంది కస్టమర్ల విశ్వాసాన్ని చూరగొన్నామని సంస్థ తెలిపింది. అత్యంత చౌకైన ధరల్లో అత్యుత్తమ సేవలు అందిస్తున్నామని చెప్పింది. భారత శాటిలైట్ ఇంటర్నెట్ సేవల రంగంలో స్టార్‌లింక్‌తో పాటు ఏ సంస్థనైనా తాము స్వాగతిస్తామని చెప్పింది.

## పట్టాలపై కారు.. దూసుకొచ్చిన రైలు.. రెప్పపాటులో తప్పించుకున్న డ్రైవర్

ఇంటర్నెట్ డెస్క్: మధ్యప్రదేశ్‌లోని రత్లాంలో రైల్వే క్రాసింగ్ వద్ద కారును రైలు ఢీకొన్న షాకింగ్ వీడియో ఒకటి బయటకు వచ్చింది. రైల్వేట్రాక్ దాటే క్రమంలో కారు పట్టాలపై చిక్కుకోవడంతో ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. గురువారం రాత్రి జరిగిన ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జు కాగా.. డ్రైవర్ అప్రమత్తం కావడంతో త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. అయితే.. గేట్ తెరిచి ఉండటంతోనే తాను లోపలికి వెళ్లానని, తీరా పట్టాలు దాటకముందే గేటు మూసుకుపోయిందని డ్రైవర్ ఆరోపించాడు. సాయం కోసం గేట్‌మన్ దగ్గరికి వెళ్లానని.. కానీ మద్యం మత్తులో ఉండటంతో అతడు తన మాటల్ని పట్టించుకోలేదని తెలిపాడు. గేట్‌మన్ మద్యం సేవించినట్లు చెబుతున్న వీడియోనూ సదరు కారు యజమాని రికార్డ్ చేశాడు. అయితే ఈ ఆరోపణలు ఇంకా నిర్ధారణ కాలేదు. గేట్‌మెన్ బ్లడ్ శాంపిల్స్ సేకరించి పరీక్షల కోసం పంపినట్టు తెలుస్తోంది. రైల్వే అధికారులు, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. జేసీబీ సాయంతో దెబ్బతిన్న కారును పట్టాలపై నుంచి తొలగించిన అనంతరం రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

## నన్ను కిరాయి మనుషులతో కేటీఆర్ తిట్టిస్తున్నారు.. కవిత ధ్వజం

హైదరాబాద్,

మాజీ మంత్రి కేటీఆర్ సింగరేణి సభలో కార్మికుల సమస్యల కంటే రాజకీయాలే ఎక్కువగా మాట్లాడారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత (ఘుజఊష్ఘు) విమర్శించారు. ఆయనకు సింగరేణి సమస్యలు తెలియదని ఎద్దేవా చేశారు. ఈరోజు (శుక్రవారం) హైదరాబాద్‌లో మీడియాతో కవిత మాట్లాడారు. పోరాటం చేయాల్సిన బీఆర్ఎస్ సభలు పెట్టి షో ఆఫ్ చేస్తోందని సెటైర్లు గుప్పించారు. అది కార్మిక గర్జన కాదని.. కేటీఆర్ గర్జన అని వ్యంగ్యంగా మాట్లాడారు. సింగరేణి ఎన్నికల్లో హెచ్.ఎం.ఎస్, టీఆర్ఎస్ కలిసి విజయం సాధిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. విదేశీ బొగ్గుపై కేటీఆర్‌కు అవగాహన లేదని విమర్శించారు.

### ప్రతిమ శ్రీనివాస్ బీఆర్ఎస్‌కు ఆర్థికంగా సహాయం చేశారు..

తోడబుట్టిన తనను కిరాయి మనుషులతో కేటీఆర్ తిట్టిస్తున్నారని కవిత ధ్వజమెత్తారు. ప్రతిమ శ్రీనివాస్‌ను ఇరికించేందుకు కేటీఆర్ సీఎంకు లేఖ రాయలేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతిమ శ్రీనివాస్ బీఆర్ఎస్‌కు ఆర్థికంగా సహాయం చేశారని ప్రస్తావించారు. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి విచారణ చేయిస్తానని అన్నారన్నారు. తనకు ఫామ్‌హౌస్ వివరాలు పెద్దగా తెలియదని చెప్పుకొచ్చారు. కాంట్రాక్టు లెక్చరర్ల పాపం కేసీఆర్ హయాంలోదేనని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇసుక, మట్టి దోపిడీ, ఇందిరమ్మ ఇళ్ల కోసం లంచం అనేది ట్రేడ్ మార్క్‌గా మారిందని ఆరోపణలు చేశారు. కరెంటు విషయంలో కేంద్ర మంత్రులను తాము కలుస్తామని పేర్కొన్నారు.

### ఆదివాసీ ఆడబిడ్డలు చనిపోతే సీఎం పట్టించుకోలేదు..

డమ్మీ ఉద్యమాలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతమని.. ఆదివాసీ ఆడబిడ్డలు చనిపోతే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని కవిత ప్రశ్నించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ పక్కన కూర్చుని రాజ్యాంగ విలువల గురించి ముఖ్యమంత్రి మాట్లాడారని అన్నారు. సీఎం ఎల్‌నినోపై తన అసహాయతను వ్యక్తం చేశారన్నారు. ఎల్‌నినోపై పక్క రాష్ట్రాలు ముందుగానే కరువు మండలాలు ప్రకటించాయని ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వానికి నివేదికలు పంపాయని తెలిపారు. రైతులు త్యాగం చేయాలని సీఎం అంటున్నారని.. పీఏసీఎస్‌లో దొడ్డిదారిన కాంగ్రెస్ నేతలను పెట్టాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఆయన తమ రాజకీయ పదవులను త్యాగం చేస్తారా...? అని ప్రశ్నించారు. సీఎం రాష్ట్ర సంపదను తమ కుటుంబ సభ్యులకు దోచిపెడుతున్నారని కవిత ఆగ్రహించారు.



### రైతు కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి..

ఉపాధి హామీ పని అందరికీ దొరుకుతుందా...? అని కవిత నిలదీశారు. రేవంత్ రైతులను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రైతు కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు రూ. 12,000 ప్రభుత్వం ఇవ్వాలని పట్టుబట్టారు. మిషన్ భగీరథ మెయింటెనెన్స్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఎందుకు చేయట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మేడిగడ్డను కూలగొట్టి మళ్లీ కడతారా...? లేదా...? ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని అన్నారు. కేసీఆర్ పాలనపై రేవంత్ మాట్లాడుతూ టైమ్‌పాస్ చేస్తారా...?.. సీఎం విమర్శలు బంద్ చేసి కట్టడం ప్రారంభించాలని హితవు పలికారు. హైదరాబాద్ నగరంలో 8 వేల చెరువులు మాయం అయ్యాయని కాగ్ రిపోర్ట్ ఇచ్చిందని ప్రస్తావించారు. కృష్ణానది జలాల కోసం ఒక్క సంవత్సరం మాత్రమే కేసీఆర్ హయాంలో సంతకం పెట్టారని తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారుని కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ట్రెసా ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**బతుకమ్మ అలంకరణ పోటీల్లో**

**నకిరేకల్ రెవెన్యూ సిబ్బందికి ప్రథమ బహుమతి**





**నల్లగొండ, సెప్టెంబర్ 16 ( అన్వేషనేత్రం ):**

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) నల్లగొండ డివిజన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నల్లగొండలోని రెవెన్యూ భవన్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. సంప్రదాయబద్ధంగా సాగిన ఈ సంబరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమానికి నల్లగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ అలంకరణ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో నకిరేకల్ మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ప్రథమ బహుమతిని సాధించారు. నకిరేకల్ ఇన్‌చార్జి తహసీల్దార్ పెరిక యశ్వంత్ రాజ్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు సమష్టిగా బతుకమ్మను అందంగా అలంకరించి విజయం సాధించారు. దీంతో నకిరేకల్ రెవెన్యూ సిబ్బందిలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ప్రథమ బహుమతి సాధించిన బృందాన్ని అధికారులు, ట్రెసా ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని అన్నారు. ఇలాంటి వేడుకలు మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందించడంతో పాటు ఉద్యోగుల మధ్య సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. ఉద్యోగులందరూ కలిసిమెలిసి సంప్రదాయ పండుగలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి, డివిజన్ అధ్యక్షుడు నూకల వెంకట్, ట్రెసా ప్రతినిధి ప్రతాప్‌తో పాటు నల్లగొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మహిళా ఉద్యోగులు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీని అభివృద్ధి చేసినందుకు కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు

**గాంధీ భవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ఆధ్వర్యంలో నియామకాలపై ప్రత్యేక సమీక్ష**

**గాంధీభవన్ సమావేశంలో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి**





మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేయడమే లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కీలకంగా ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా గాంధీ భవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశాల్లో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ నేతలతో పాటు, బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, డివిజన్ స్థాయి కమిటీల నియామకాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. పార్టీ అధిష్ఠానం మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతమైన నాయకత్వాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు.

ఈరోజు రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నల్ల పోచమ్మ టెంపుల్ ని డిసిసి కార్యదర్శి చేవెళ్ల బాలయ్య బాబు పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది





# పెద్దామడూర్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు..

## మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

## గ్రామస్థులకు 100 డప్పులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

దేవరుప్పుల మండలంలోని పెద్దామడూర్ గ్రామంలో ఏడో రోజు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల





యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి పెద్దామడూర్ గ్రామ ప్రజలు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి ఘనస్వాగతం పలికారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామమంతా పండుగ శోభను సంతరించుకుంది. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. మహిళలతో మమేకమై పండుగ సంబరాల్లో పాల్గొనడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు 100 డప్పులను పంపిణీ చేశారు. గ్రామీణ కళలు, జానపద సంప్రదాయాలను ప్రోత్సహించడంతో పాటు స్థానిక కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో డప్పుల పంపిణీ చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ప్రకృతిని పూల రూపంలో పూజిస్తూ, మహిళలంతా ఒక్కచోట చేరి ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండుగ మన తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఇలాంటి పండుగలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంప్రదాయాల పట్ల గౌరవాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, కళలు, జానపద సంప్రదాయాలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో డప్పు కళకు ప్రత్యేక గుర్తింపు ఉందని, డప్పు మన జానపద సంస్కృతిలో అంతర్భాగమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇలాంటి సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ కళాకారులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. పెద్దామడూర్ గ్రామ ప్రజలు, మహిళలు తనకు ఘనస్వాగతం పలికి ఆప్యాయతను చూపించడం పట్ల ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం, సహకారంతో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ వేడుకలతో పెద్దామడూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

# ఎల్ నినో ప్రభావంపై అధికారులతో సమీక్ష సమావేశం

## ప్రత్యేక పాలన అధికారి దాసరి హరిచందన

## ఎల్ నినో ప్రభావం అత్యధికం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అన్వేషనేత్రం, నల్లగొండ అక్టోబర్ 16 :**

ఎల్ నినో ప్రభావం వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రజలు తాగునీరు,వ్యవసాయం,విద్యుత్ తదితర అంశాలలో ఇబ్బందులు ఏర్పడకుండా సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ శాఖల కార్యదర్శి , మరియు ఎల్ నినో పరిస్థితులపై ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారిగా నియమితులైన దాసరి హరిచందన అన్నారు. ఎల్ నినో దృష్ట్యా తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఇందులో భాగంగా

రానున్న నాలుగైదు నెలలకు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు ఇచ్చేలా సూక్ష్మస్థాయి ప్రణాళికలు రూపొందించాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్లను ఆమె కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ఎల్ నినో ప్రభావం వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లాలైన నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలలో ప్రస్తుతం వ్యవసాయ పంటల పరిస్థితి, సాగునీరు, తాగునీరు, విద్యుత్, భూగర్భ జలాలపై మూడు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ చివరి నాటికి

ఎల్ నినో ప్రభావం తారస్థాయికి చేరే అవకాశం ఉందని, ఇప్పటికే జిల్లాలలో సగం ప్రాంతాలలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని , దీనివల్ల వ్యవసాయం, భూగర్భ జలాలు ,తాగునీరు,విద్యుత్తు,తదితర రంగాలపై తీవ్ర ప్రభావం పడనున్నదని తెలిపారు.

ఎల్ నినో పరిస్థితులలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ, మున్సిపల్ పట్టణాలలో ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించి నీటిని పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని , ఇందులో భాగంగా ప్రస్తుతం ఆయా జిల్లాలలో రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీరు, రిజర్వాయర్ల ద్వారా చివరి గ్రామం వరకు, చివరి ఇంటి వరకు తాగునీటిని ఎలా అందించాలో జిల్లా కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించాలని , అలాగే ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాలతో పాటు, తర్వాత అందుబాటులో ఉండే భూగర్భ జలాలు, ప్రస్తుతం ఉన్న బోర్ల నుండి నీటిని ఎలా నిలువ ఉంచుకోవాలి ,గ్రామాల్లో నీటిని నిలువ ఉంచుకునేందుకు ఎన్ని వనరులు అందుబాటులో ఉన్నాయో, ఎన్ని వాటర్ ట్యాంకులు పని చేస్తున్నాయో గ్రామాల వారీగా ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు.

రబీలో రైతులు వరి వేయకుండా తక్కువ నీటి వనరులతో పండించే పంటలు వేసేలా అవగాహన కల్పించాలని, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని కలెక్టర్లతో కోరారు.

ఎల్ నినోలో పశువుల పశుగ్రాసానికి, తాగునీటికి ఇబ్బంది పడకుండా ప్రతి గ్రామం వారిగా పశుగ్రాసంతో పాటు, నీటి వనరులను ముందే గుర్తించాలని చెప్పారు.విద్యుత్ అధిక వినియోగం చేసే ప్రాంతాలు, ట్రిప్ నష్టాలు అన్నిటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ను ఆదా చేయడంపై ప్రణాళిక రూపొందించాలని, సోలార్ విద్యుత్తును వినియోగించుకునేలా, సోలార్ బ్యాటరీ, సోలార్ మోటార్ల వినియోగం ,సూర్యగృహ వంటి సోలార్ విద్యుత్ పథకాల వినియోగం పై రైతులు, ప్రజలకు తెలియజేయాలని, గ్రామాలలో స్థానిక సర్పంచుల ద్వారా రైతులకు విస్తృతంగా తెలియజేసి ప్రోత్సహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో భూగర్భ జలాలు లేనప్పటికీ ప్రజలకు నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భూగర్భ జలాలను పెంపొందించేలా వి బి జి రాంజీ కింద పెద్ద ఎత్తున నీటి సంరక్షణ పనులను చేపట్టాలని, అలాగే మున్సిపాలిటీలలో వృధా నీటిని వినియోగించుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి గ్రామంలో మ్యాజిక్ సోక్




పిట్లు, కమ్యూనిటీ సోక్ ఫిట్లు ,నీటి నిల్వ కట్టడాలు చేపట్టాలని , ప్రతి గ్రామంలో నీటి భద్రతకు వనరులను సృష్టించాల్సిన అవసరం ఉందని చెప్పారు.వి బి జి రాంజీ కింద కూలీలు పని చేసే చోట తగినంత తాగునీరు,ఓ ఆర్ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స సౌకర్యాలు, నీడ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. ఎల్ నినో ప్రభావం వలన ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి రైతు నీరు ,విద్యుత్తు పొదుపు చేసే విధంగా అవగాహన కల్పించాలని, రబీలో సూక్ష్మ సేద్యం ద్వారా తుంపర ,బిందు సేద్యం చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని, రానున్న డిసెంబర్, జనవరిలో పరిస్థితి ఇంకా తీవ్రతరంగా ఉండే అవకాశం ఉందని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించాలని ఆమె ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు ప్రతివారం మండలంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ఎల్ నినో పరిస్థితులపై సమీక్షించి, ఎల్ నినో పరిస్థితులు ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి ప్రణాళిక రూపొందించాలని, దీని ఆధారంగా మండల స్థాయి, అలాగే జిల్లా స్థాయి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ,సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి లు వారి జిల్లాలలో ఎల్ నినో ప్రభావం, వ్యవసాయం,పంటల పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్, తాగునీరు, పశుగ్రాసం, నీటిపారుదల, తదితర అంశాలపై ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ, ప్రత్యామ్నాయ ప్రణాళికల పై ప్రత్యేక అధికారికి వివరించారు.

నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా 34 శాతం తక్కువ వర్షపాతం నమోదయిందని, 7 మండలాలలో సాధారణ వర్షపాతం ఉందని, ఎల్ నినో వల్ల భూగర్భ జలాలు ,తాగునీరు, వ్యవసాయంపై ప్రభావం ఎక్కువగా ఉందని, రైతుల వరివేయకుండా ఉద్యాన పంటలు, పెసర్లు, కందులు వేసేలా అవగాహన కల్పించామని, వివిజి రాంజీ కింద వాననీటి సంరక్షణ కట్టడాలను చేపడుతున్నామని ,రబీలో పెసర్లు, ఉలవలు వంటివి పండించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని , తక్కువ నీటితో పంటలు పండించేందుకు అవసరమైన స్ప్రింక్లర్లు,డ్రిప్ పరికరాలు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదిస్తున్నామని, అలాగే రైతు ఉత్పత్తి సంస్థలకు నిధులు కేటాయిస్తే వీటిని ప్రోత్సహించవచ్చని తెలిపారు.

స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, సూర్యాపేట అదనపు కలెక్టర్ హరి సింగ్, దేవరకొండ సబ్ కలెక్టర్

కరోలినా చింగ్థియాన్ మావి, అన్ని జిల్లాల వ్యవసాయ , ఉద్యాన,భూగర్భ జల , విద్యుత్ ,మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ,నీటిపారుదల శాఖల అధికారులు ,ఇతర అధికారులు హాజరయ్యారు .



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...



# ఆకలి లేని సమాజం.. కల్తీ లేని ఆహారం

ఆహారం ప్రతి మనిషి ప్రాథమిక హక్కు. పోషకాహారం ఆరోగ్యానికి పునాది. కల్తీ లేని ఆహారం ప్రజల ప్రాణాలకు రక్షణ. ఒకవైపు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు ఆకలి, పేదరికంతో అలమటిస్తుంటే.. మరోవైపు ఆహారాన్ని వృథా చేయడం, అధిక లాభాల కోసం ఆహార పదార్థాల్లో కల్తీకి పాల్పడడం సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. మనిషి ప్రాణాలను నిలబెట్టాల్సిన ఆహారమే అనారోగ్యానికి కారణమైతే అంతకంటే దురదృష్టకరమైన విషయం మరొకటి ఉండదు. ఆకలి నిర్మూలనతోపాటు పోషకాహార భద్రత, ఆహార నాణ్యత, కల్తీ రహిత ఆహార సరఫరాపై సమాజం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ ఎఫ్ఏఓ 1945 అక్టోబర్ 16న స్థాపించబడిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆకలిని నిర్మూలించడం, ఆహార భద్రతను పెంపొందించడం, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, పోషక విలువలతో కూడిన ఆహారం అందుబాటులోకి తీసుకు రావడం దీని ప్రధాన లక్ష్యాలు. ఆహారం అనేది కేవలం ఆకలి తీర్చుకునే సాధనం మాత్రమే కాదు. అది మనిషి ఆరోగ్యానికి, పిల్లల శారీరక ఎదుగుదలకు, మానసిక వికాసానికి, శ్రమశక్తికి పునాది. పేదరికం, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, ప్రకృతి వైపరీత్యాలు, ఆహార ధరల పెరుగుదల వంటి కారణాలు అనేక కుటుంబాల ఆహార భద్రతను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా పేద కుటుంబాలు, వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, నిరుపేద కార్మికులు పోషకాహార లోపంతో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఎక్కువగా ఉంది. ఆకలి నిర్మూలన కోసం ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయాలి. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన ఆహార ధాన్యాలను అందించాలి. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో అమలవుతున్న భోజన పథకాల ద్వారా పిల్లలకు తగిన పోషకాహారం అందేలా చూడాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరుతున్నాయా లేదా అన్నది నిరంతరం పర్యవేక్షించాలి. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం కేవలం దాతృత్వం కాదు.. అది మానవత్వానికి ప్రతీక. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ పస్తులు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు సమన్వయంతో పనిచేయాలి. కడుపు నిండా తినడం మాత్రమే సరిపోదు.. శరీరానికి అవసరమైన పోషకాలు అందడం కూడా ముఖ్యం. పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు, తగిన మోతాదులో ప్రోటీన్ పదార్థాలు ఆహారంలో ఉండాలి. పిల్లలు, కౌమారదశలో ఉన్నవారు, గర్భిణులు, వృద్ధుల పోషక అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అధికంగా నూనె, ఉప్పు, చక్కెర కలిగిన ఆహార పదార్థాలను పరిమితంగా తీసుకోవాలి. సమతుల్య ఆహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి, బాధితులకు అవసరమైన పోషకాహార సహాయం అందించాలి. పోషకాహారం అందుబాటులో ఉండటమే కాకుండా, అది సురక్షితంగా ఉండటం కూడా అంతే ముఖ్యం. నాణ్యత లేని ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రజల ఆకలి తీర్చే ఆహారమే వారి ఆరోగ్యానికి ముప్పుగా మారడం తీవ్ర ఆందోళనకరం. అధిక లాభాల కోసం కొందరు వ్యాపారులు పాల ఉత్పత్తులు, వంట నూనెలు, మసాలా దినుసులు, స్వీట్లు, తినుబండారాలు తదితర ఆహార పదార్థాల్లో కల్తీకి పాల్పడుతున్నారనే ఫిర్యాదులు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఆహార పదార్థాల్లో కల్తీ, నాణ్యతలేని పదార్థాల వినియోగం, అపరిశుభ్రమైన తయారీ విధానాలు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపవచ్చు. కల్తీ పదార్థాల స్వభావం, మోతాదును బట్టి విషపూరిత ప్రభావాలు, జీర్ణకోశ సమస్యలు, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఆహారాన్ని విక్రయించే వ్యాపారులు ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలి. అధిక లాభాల కోసం నాణ్యతను తాకట్టు పెట్టడం, గడువు ముగిసిన పదార్థాలను విక్రయించడం, అపరిశుభ్రమైన పరిస్థితుల్లో ఆహారాన్ని తయారు చేయడం వంటి చర్యలకు పాల్పడకూడదు. ప్రజలకు సురక్షితమైన ఆహారాన్ని అందించడం వ్యాపారుల నైతిక బాధ్యత. ఆహార కల్తీని అరికట్టడంలో సంబంధిత అధికారుల పాత్ర అత్యంత కీలకం. రెస్టారెంట్లు, కిరాణా దుకాణాలు, స్వీట్ల తయారీ కేంద్రాలు, పాల విక్రయ కేంద్రాలు, మాంసం విక్రయ కేంద్రాల్లో నిబంధనల ప్రకారం నిరంతరం తనిఖీలు నిర్వహించాలి. అనుమానాస్పద ఆహార పదార్థాల నమూనాలను సేకరించి గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లో పరీక్షించాలి. పరీక్షల ఫలితాల ఆధారంగా కల్తీ నిర్ధారణ అయితే సంబంధిత చట్టాల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకినెట్టే వారిని ఉపేక్షించకూడదు. తనిఖీలు కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా, ముందస్తు చర్యల్లో భాగంగా కూడా జరగాలి. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఆహార నాణ్యతపై ప్రజలనుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి. తనిఖీలు, నమూనాల పరీక్షలు, తీసుకున్న చర్యల విషయంలో పారదర్శకత పాటించాలి. అధికారుల నిర్లక్ష్యంవల్ల కల్తీ వ్యాపారానికి అవకాశం ఏర్పడితే చివరకు నష్టపోయేది సామాన్య ప్రజలే. అందువల్ల ఆహార భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. వివాహాలు, శుభకార్యాలు, విందులు, హోటళ్లు, ఇతర కార్యక్రమాల్లో అవసరానికి మించి ఆహారం తయారు చేయడం, మిగిలిన ఆహారాన్ని నిర్లక్ష్యంగా పారవేయడం ఆందోళన కలిగించే విషయం.

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

## ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హోండా షోరూంలో ఇటీవల హోండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ా% యువతకు నచ్చే విధంగా హోండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హోండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున




మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హోండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హోండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హోండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

## కాగితం విలాస వస్తువు కాదు

## తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



# కీర్తిశేషులు కొయ్యాడ స్వరూప దశదినకర్మలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

లింగంపల్లి వాస్తవ్యురాలు కీర్తిశేషులు కొయ్యాడ స్వరూప ఇటీవల అక్టోబర్ 5వ తేదీన కాలం చేశారు. వారి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ గారు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ





సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వాళ్లకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ దేవుని వేడుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొయ్యడ మల్లేష్ యాదవ్, కొయ్యడ నరసింహ యాదవ్,కొయ్యడ శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ నరసింహ యాదవ్, కృష్ణ యాదవ్, అందెల కుమార్ యాదవ్, విష్ణు యాదవ్ మరియు కొయ్యడ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# దుబ్బాక ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

బిఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గార్ల చేతుల మీదుగా సత్కారం..

దుబ్బాక ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్



వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో డిపో అభివృద్ధికి కృషి చేస్తామని మచ్చ శ్రీనివాస్ తెలిపారు. దుబ్బాక డిపోకు అదనంగా మరో పది బస్సులు తీసుకురావడంతో పాటు శాశ్వత డిపో మేనేజర్ నియమించేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలిచి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ డిపో అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# యాసంగిలో వరి సాగు చేయవద్దు

### ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత.. రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

,కనగల్:

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగిలో ఎట్టి పరిస్థితుల్లోనూ వరి సాగు చేయవద్దని రాష్ట్ర కార్మిక, ఉపాధి,శిక్షణ శాఖల కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధికారి దాసరి హరిచందన సూచించారు.శుక్రవారం కనగల్ మండలం శేరిలింగోటం గ్రామంలో నీరు లేక ఎండిపోయిన వరి రైతు ఐతగొని బిక్షం గౌడ్,పత్తి రైతు శ్రీనివాస్ గౌడ్ పొలాలను ఆమె పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి పంటల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవచ్చని వ్యవసాయ అధికారులు, జిల్లా యంత్రాంగం ముందుగానే హెచ్చరించినప్పటికీ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి సాగు చేశారని తెలిపారు.పంట చేతికొచ్చే దశలో భూగర్భ జలాలు అడుగంటడంతో వరితోపాటు పత్తి పంటలు కూడా ఎండిపోతున్నాయని, దీంతో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.

ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలు సాగు చేయడం వల్ల భూగర్భ జలాల వినియోగంతోపాటు విద్యుత్ వినియోగం పెరుగుతుందని చెప్పారు.పంట చేతికి రాకపోతే రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు.ఈ పరిస్థితులను స్వయంగా అనుభవించిన రైతులు తమ అనుభవాలను తోటి రైతులకు వివరించి,వారు నష్టపోకుండా చూడాలని కోరారు.యాసంగిలో బోర్లు, బావుల కింద వరి సాగు చేయవద్దని,తక్కువ నీరు అవసరమయ్యే స్వల్పకాలిక పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం విత్తనాలు,ఇతర సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,జిల్లా వ్యవసాయ అధికారి నవీన్ కుమార్,ఉద్యాన శాఖ అధికారి శేఖర్,ఏవో బి.అమరేందర్ గౌడ్, ఎస్.లింగోటం సర్పంచ్ పోషమల్ల సురేష్,ఏఈవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.










తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం లో నిర్వహించిన నలగొండ, ఖమ్మం,వరంగల్, పట్టభద్రుల (మీజ ) ఉచిత ఓటర్ నమోదు సహాయ కేంద్రం తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన, తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిండి రైతులకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సీఎండీ హామీ

### రైతుల పంటల రక్షణకు ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక చొరవ

### పెండింగ్ డీటీఆర్‌ల విడుదలకు విజ్ఞప్తి తాత్కాలిక ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు హామీ

దేవరకొండ డిండి రిజర్వాయర్‌లో నీటి నిల్వలు తగ్గడంతో పంటలను కాపాడుకునేందుకు వ్యవసాయ బోర్లపై ఆధారపడుతున్న రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీజీస్పడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సీఎండీ గారికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన సీఎండీ, అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డిమాండ్ డ్రాఫ్ట్‌లు (ఙఙం) చెల్లించి ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న రైతులకు పెండింగ్‌లో ఉన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను డీటీర్స్ వెంటనే విడుదల చేసి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడుకునేందుకు అత్యవసరంగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిండి రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గడంతో రైతులు బోరు బావులపై ఆధారపడాల్సి వస్తోందని, ఈ సమయంలో విద్యుత్ లోడ్ సమస్యలు ఎదురైతే పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే వివరించారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా, అవసరమైన చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి



సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు.



ఎమ్మెల్యే బాలు నాయక్ గారి విజ్ఞప్తిపై సీఎండీ సానుకూలంగా స్పందిస్తూ, రైతుల అవసరాలను పరిశీలించి అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల పంటలను కాపాడేందుకు విద్యుత్ శాఖ అధికారులు ప్రాధాన్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# దసరా ఎగ్జిబిషన్ ప్రారంభం.. వంట పాత్రలు కొనుగోలు చేసి బోణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి!







### కుటుంబ సమేతంగా వచ్చి వినోదాలను ఆస్వాదించండి

ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, శ్రీమతి జ్యోతి ప్రసన్న గార్లు

దేవరకొండ: దసరా పండుగను పురస్కరించుకుని దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు, వారి సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లు, వినోద కార్యక్రమాలను పరిశీలించారు.

వంట పాత్రలు కొనుగోలు చేసి బోణీ చేసిన ఎమ్మెల్యే గారి సతీమణి జ్యోతి ప్రసన్న గారు

ఎగ్జిబిషన్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న గారు వంట పాత్రల స్టాల్‌ను సందర్శించి, పలు వంట పాత్రలను కొనుగోలు చేసి వ్యాపారులకు తొలి విక్రయంతో బోణీ చేశారు. పండుగ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులకు ప్రోత్సాహం లభించేలా ఆమె కొనుగోళ్లు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

చిన్నారులకు వినోదం.. కుటుంబాలకు ఆహ్లాదం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా ప్రజలకు ఆహ్లాదాన్ని, చిన్నారులకు ఆనందాన్ని అందించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఉపయోగపడతాయని అన్నారు. చిన్నపిల్లలు ఆడుకునేందుకు వివిధ రకాల ఆటవస్తువులు, అన్ని వయసుల వారికి వినోదాన్ని అందించే ఆటలు ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.

కుటుంబ సమేతంగా వచ్చి ఆనందించండి

దసరా సెలవుల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. చిన్నారులకు వినోదంతో పాటు కుటుంబ సభ్యులందరికీ ఉత్సాహాన్ని అందించేలా ఎగ్జిబిషన్‌ను ఆస్వాదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, మహమ్మద్ రయీస్, పట్టణ కౌన్సిలర్లు, దొండేటి మల్లారెడ్డి, కిన్నెర హరికృష్ణ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తంగెళ్ల రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శ

### మలక్‌పేట యశోద ఆసుపత్రిలో ఆరోగ్య పరిస్థితిపై ఆరా..

### మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన

హైదరాబాద్: చందంపేట మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ తంగెళ్ల రామకృష్ణారెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని మలక్‌పేట యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అందుతున్న వైద్య సేవలు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. రామకృష్ణారెడ్డికి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అధైర్యపడవద్దని, రామకృష్ణారెడ్డికి మెరుగైన వైద్యం అందేలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన త్వరగా కోలుకుని తిరిగి ప్రజాజీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్ నిన్న దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించడంతో పాటు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించే ఏర్పాట్లలో చొరవ చూపారు. తాజాగా మలక్‌పేట యశోద ఆసుపత్రికి వెళ్లి మరోసారి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.ఈ పరామర్శ కార్యక్రమంలో ఉమ్మడి చందంపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని తంగెళ్ల రామకృష్ణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



# అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి: బీఆర్ఎస్ నేతలు



?(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 17, 2026)

?పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు... ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు నమోదు ప్రక్రియను ముమ్మరం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు లేతకూల సంజీవ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపని రవి, క్లస్టర్ ఇన్‌చార్జి మందపెల్లి మధుకర్ ఆధ్వర్యంలో గురువారం క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు.

?ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి అర్హులైన పట్టభద్రులను సంప్రదిస్తూ, ఓటరు నమోదుకు అవసరమైన వివరాలను సేకరిస్తున్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు విధిగా ఓటరుగా నమోదు అయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఓటు నమోదు చేసుకుంటున్న పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

?కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాషబోయిన పైడి, పర్శ రవీందర్, నత్తి లక్ష్మి ప్రసన్న, నత్తి కర్ణాకర్, కొగిలా రవీందర్, వెల్దె కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకం: డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు



(నడికూడ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 16, 2026)

వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల ఓటరు నమోదు అవగాహన మరియు సన్నాహక సమావేశం శుక్రవారం నడికూడ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ అసెంబ్లీ పోటీదారు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ... రాబోయే పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. తమ పరిసర ప్రాంతాల్లో ఉన్న అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా బిజెపి నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ తిప్పారపు సుధీర్, కో-కన్వీనర్ అల్లం వజ్రం, బీజేవైఎం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి హరికృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గోగుల రాజిరెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దొగ్గేల వంశీ, మేకల నరేష్, జిల్లా నాయకులు శివకుమార్, ఇంద్రసేన రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తోట రాజయ్య, బండ్ల వేణు, కోశాధికారి కుమారస్వామి, సాల్పుల సురేష్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జులు, మండల సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాశక్తి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు: కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

(కరీంనగర్/పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 16, 2026)

కరీంనగర్ నగరంలోని చైతన్యపురి కాలనీలో వేంచేసియున్న ప్రసిద్ధి చెందిన శ్రీ మహాశక్తి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో కొలువుదీరిన అమ్మవార్లకు బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌ఛార్జి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గత కొద్ది రోజులుగా ఆలయ ప్రాంగణంలోనే ఉంటూ భవానీ దీక్షను కొనసాగిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌ను డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భవానీ దీక్షలో ఉన్న కేంద్ర మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరికీ సుఖసంతోషాలు కలగాలని ఈ



సందర్భంగా వారు ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

ఈ కార్యక్రమంలో డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డితో పాటు బీజేపీ నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, ములక ప్రసాద్, రావులపల్లి అనిల్, పరకాల రూరల్ మండల అధ్యక్షుడు కసగాని రాజ్ కుమార్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బత్తుల సుమంత్, బీజేవైఎం నాయకుడు కాగితాల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు: పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 16, 2026)

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలతో వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యుత్ రంగంపై స్పష్టమైన విజన్ లేదని, వ్యవసాయంపై కనీస అవగాహన కూడా లేదని మండిపడ్డారు. శుక్రవారం పరకాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కేసీఆర్ పాలనలో రైతులకు నిరంతర, ఉచిత విద్యుత్ సరఫరా అందడంతో పాటు పరకాల నియోజకవర్గంలోని నల్లబెల్లి, గవిచర్ల, ఊరుగొండ, కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ, నాగారం, వరికోల్ ప్రాంతాల్లో నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు, చెక్‌డ్యాంల నిర్మాణంతో సాగునీటి వసతులు మెరుగయ్యాయని చల్లా ధర్మారెడ్డి గుర్తుచేశారు. నాడు కేసీఆర్ హయాంలో రైతులు మూడు పంటలు పండిస్తే, నేడు రేవంత్ రెడ్డి పాలనలో కరెంటు కోతల వల్ల పంటలు వేయలేని పరిస్థితులు దాపరించాయని ఆరోపించారు.



నీళ్లున్నా మోటార్లు నడపక పంటలు ఎండబెడుతున్నారు:

కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద నీరు అందుబాటులో ఉన్నప్పటికీ మోటార్లు నడపకపోవడంతో రైతులకు సాగునీరు అందడం లేదని, చేతికొచ్చిన పంటలు నీరందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాపరించిన పరిస్థితి ప్రకృతి తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కృత్రిమ కరువని ధ్వజమెత్తారు. ఎల్‌నినో, కొవిడ్ వంటి తీవ్ర విపత్తుల కంటే కాంగ్రెస్ పాలనే రైతులకు అత్యంత ప్రమాదకరంగా మారిందని విమర్శించారు.

రూ. 5,420 కోట్ల విద్యుత్ బిల్లుల భారం ఎవరిచ్చారు?:

పండుగ వేళ ప్రజలకు ఉపశమనం అందించాల్సింది పోయి, రూ. 5,420 కోట్ల విద్యుత్ బిల్లుల భారాన్ని వినియోగదారులపై మోపే హక్కు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిని పెంచి విద్యుత్ కోతలను తక్షణమే నివారించాలని, రైతులకు ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు: ఈ విలేకరుల సమావేశంలో పరకాల నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ విభాగం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 17, 2026)

పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పనిచేసే నాయకులనే ప్రజలు ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు.

శనివారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 210 మంది లబ్ధిదారులకు



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను, మరో 150 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ.1,55,00,000 (రూ.1 కోటి 55 లక్షలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు ఒక కల అని, ఆ కలను సాకారం చేసేందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లను మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లు పేద కుటుంబాలకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు.

పథకాల అమలులో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేకుండా, కేవలం అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని స్పష్టం చేశారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితం కావాలని, ప్రజాసేవే ప్రథమ లక్ష్యంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, పేదల సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ గుండు సుధారాణి, పలువురు మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నాగార్జునసాగర్ఏ:**

తేదీ:15-10-2026 నాడు నిడమనూరు మండలంలోని,ఊట్కూర్ గ్రామం నందు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దెల లింగయ్య గౌడ్ గారు మరణించారు.అని తెలిసిన వెంటనే కార్యకర్తల తో వెళ్లి,వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించి, శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తక్షణ కార్యక్రమాలకు చేయూతగా ? 10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేసిన,

స్థానిక శాసనసభ్యులు,

గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు.







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మర్కోడ్ గ్రామాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సి డిపార్ట్మెంట్ డాక్టర్ బొమ్మెర సమ్మయ్య అలియాస్ స్టాలిన్ గారు మర్కోడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు విజయవంతంగా కంప్లీట్ చేసినటువంటి ఇండ్లని సందర్శించడం జరిగింది . వారితో మాట్లాడి రాని వాళ్లకు సెకండ్ విడత అందరికీ న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉంటుందని చెప్పారు.

# నర్సాపూర్ మండలం నూతన మండల కమిటీ నియామకం

గౌరవ శ్రీ ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ నాయకత్వంలో నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి జమునగాల్ల కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండల నూతన అధ్యక్షుడు గా మేకల వినోద్ కుమార్ గారిని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్ర ప్రభాకర్ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి నియామక పత్రం అందజేయడం జరిగింది అధికార ప్రతినిధిగా ఎర్ర విద్యాసాగర్ మాదిగ,మండల ప్రధాన కార్యదర్శిగా జమునగల్ల బాలకృష్ణ మాదిగ, మండల ఉపాధ్యక్షుడిగా ఎర్ర నరేష్ మాదిగ ను నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో మీఖీ మెదక్ జిల్లా కన్వీనర్ నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అనిల్ మాదిగ నాయకులు పాల్గొన్నారు.



# ధరూర్ కాళికాదేవి ఆలయంలో సరస్వతీ అమ్మవారి అలంకార పూజలో పాల్గొన్న - సరితమ్మ...

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన - షిప్స్ అండ్ గోట్స్ సహకార కార్పొరేషన్ చైర్మన్ సరితమ్మ...

ధరూర్: జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని కాళికాదేవి ఆలయంలో నిర్వహించిన సరస్వతీ అమ్మవారి అలంకార పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ శ్రీమతి సరిత తిరుపతయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సరిత తిరుపతయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు కార్యక్రమానికి హాజరైన అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ సెల్ వనపర్తి జిల్లా పరిశీలకుడు డీఆర్ మంజుల శ్రీధర్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి,



ఆరగిద్ద సర్పంచ్ బాలకృష్ణ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లతిపురం వెంకట్రామ్ రెడ్డి, పటేల్ శ్రీనివాసులు,ఉప సర్పంచ్ ఈదన్న,బిల్డర్ రామకృష్ణ,హన్మంతు, పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి-

## ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి



**నల్లగొండ, సెప్టెంబర్ 16 అన్వేషనేత్రం**

జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారందరినీ క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు శుక్రవారం ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతోపాటు ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని కోరారు. పెండింగ్ వేతనోన్నతులు, బోనస్, వేతన సవరణ బకాయిలను విడుదల చేయాలని, ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు బీమా, ఉద్యోగుల ఆరోగ్య పథకం, ఉద్యోగుల రాష్ట్ర బీమా సదుపాయాలను అందించాలని కోరారు. కరోనా విపత్కర సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలందించిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజులుగా సమ్మె కొనసాగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం చేపట్టిన పోరాటానికి ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేవస్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఎండీ జానీ, ఎన్‌హెచ్‌ఎం ఐక్య కార్యాచరణ సమితి జిల్లా నాయకులు డాక్టర్ హరిప్రియ, దయానంద్, సైదయ్య, సురేష్, ఉపేందర్, గణేష్, ప్రియాంక పాల్గొన్నారు.

# దేవరకొండలో దసరా సందడి.. ప్రదర్శనశాల ప్రారంభం

## వంట పాత్రలు కొనుగోలు చేసి తొలి విక్రయానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే సతీమణి జ్యోతి ప్రసన్న





నల్లగొండ /దేవరకొండ సెప్టెంబర్ 16 ( అన్వేషనేత్రం): దసరా పండుగను పురస్కరించుకుని దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, ఆయన భార్య జ్యోతి ప్రసన్న ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ దుకాణాలు, వినోద కార్యక్రమాలను సందర్శించారు. ప్రదర్శనశాలలోని వంట పాత్రల దుకాణాన్ని సందర్శించిన జ్యోతి ప్రసన్న పలు పాత్రలను కొనుగోలు చేసి తొలి విక్రయానికి శ్రీకారం చుట్టారు. పండుగ సందర్భంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులను ప్రోత్సహించేలా ఆమె కొనుగోళ్లు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ.. దసరా పండుగ వేళ ప్రజలకు ఆహ్లాదాన్ని, చిన్నారులకు ఆనందాన్ని అందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు. చిన్నారుల కోసం వివిధ ఆటవస్తువులు, అన్ని వయసుల వారిని అలరించే వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దసరా సెలవుల్లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రదర్శనశాలను సందర్శించి, వినోద కార్యక్రమాలను ఆస్వాదించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, మహమ్మద్ రయీస్, పట్టణ కౌన్సిలర్లు, దొండేటి మల్లారెడ్డి, కిన్నెర హరికృష్ణ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవాది సన్నీ కుమార్‌ను పరామర్శించిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

(ఆత్మకూరు – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 16, 2026)





ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది తనుగుల సన్నీ కుమార్ తండ్రి తనుగుల సాంబయ్య దేవిద్రాజు ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ శుక్రవారం ఆత్మకూరులోని వారి నివాసానికి వెళ్లి న్యాయవాది సన్నీ కుమార్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు సాంబయ్య దేవిద్రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ పరామర్శ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ ఉప సర్పంచ్ తనుగుల జంపయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొడపాక రాజు, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు నదునూరి రఘు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, దళిత రత్న అవార్డు యువ నాయకులు లక్ష్మీ ప్రసన్న కుమార్, తనుగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్య పథకం సమస్యల పరిష్కారానికి కృషి

## పెండింగ్ బకాయిలను ఒకేసారి చెల్లించాలి.. దసరా, దీపావళి తర్వాత 'చలో హైదరాబాద్' పిలుపు : రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి



నల్లగొండ, అక్టోబరు 16 అన్వేషనేత్రం పెన్షనర్లకు రావాల్సిన పీఆర్సీ ప్రయోజనాలను సాధించడంతోపాటు, వైద్య సేవల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం టీఎస్‌జీఆర్‌ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకటరెడ్డి తెలిపారు. నల్లగొండలోని జిల్లా పెన్షనర్ల సామాజిక సేవా భవన్‌లో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం ఈహెచ్‌ఎస్ కోసం ఉద్యోగుల వేతనం నుంచి 1.5 శాతం మినహాయిస్తున్నారని పేర్కొంటూ, ఇతర బీమా సంస్థలతో పోలిస్తే ఈ పథకం ద్వారా కుటుంబ సభ్యులకు అవసరాన్ని బట్టి వివిధ వ్యాధులకు చికిత్స పొందే అవకాశం ఉంటుందన్నారు. అయితే, కొత్త ఆరోగ్య కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవడం, కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడం, సరైన వైద్య సేవలను పొందడంలో సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆసుపత్రుల యాజమాన్యాలకు, ప్రభుత్వ అధికారులకు మధ్య సమన్వయ లోపం కూడా ఇబ్బందులకు కారణమవుతోందన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, కార్పొరేట్ ఆసుపత్రులతోపాటు ఇతర ఆసుపత్రుల్లోనూ వైద్య సేవలు పొందవచ్చని పెన్షనర్లకు సూచించారు. వైద్య సేవల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తనను సంప్రదించాలని కోరారు. బకాయిలన్నీ ఒకేసారి చెల్లించాలి: 2024 జూలై 1 నుంచి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలను సీనియారిటీ ప్రాతిపదికన విడతలవారీగా కాకుండా, ఒకేసారి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డీఆర్) బకాయిలను కూడా విడుదల చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం దసరా, దీపావళి పండుగల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నల్లగొండ సంఘం సేవలు అభినందనీయం: సంఘం కార్యకలాపాలను ప్రస్తావిస్తూ, పత్రికల సంఖ్యతోపాటు సభ్యత్వాన్ని పెంచడంలో నల్లగొండ జిల్లా సంఘం రాష్ట్రంలోనే ముందంజలో ఉందని పేరి వెంకటరెడ్డి ప్రశంసించారు. ఈ కృషిలో భాగస్వాములైన గుంతకండ్ల దామోదర్‌రెడ్డి, గానూతుల వెంకటరెడ్డి, గాయం నారాయణరెడ్డిలను అభినందించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హుస్సేన్, ఆర్థిక కార్యదర్శి యాదగిరి, భవన కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణయ్య, ప్రచార కార్యదర్శి శంకర్‌రెడ్డి, కోర్ కమిటీ చైర్మన్ రామలింగం, మండల అధ్యక్షుడు సత్యం, కార్యదర్శి వాసుదేవ్, ఆర్థిక కార్యదర్శి పుల్లయ్యతోపాటు పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి







నల్లగొండ, అక్టోబరు 16 (అన్వేషనేత్రం): తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శిబిర కార్యాలయం ఇందిరా భవన్‌లో శుక్రవారం మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతుందని పేర్కొన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, మహిళలంతా ఐకమత్యంతో వేడుకల్లో పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో మహిళల పాత్ర కీలకమని తెలిపారు. మహిళలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, వారి సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎగ్గడి సుజాత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, సూరెడ్డి సరస్వతి, స్వాతి కరుణాకర్‌రెడ్డి, సదా లక్ష్మి, స్వరూప, రుద్ర, పద్మ, నారాయణమ్మ, వెంకటమ్మ, సరోజ, నిర్మల, పెరిక లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు.. ఫొటోలు, లఘుచిత్రాలు, వ్యాసరచన పోటీలు

**ఈ నెల 28లోగా ఫొటోలు, లఘుచిత్రాల నమోదు.. 26లోగా విద్యార్థుల వ్యాసాల సమర్పణ**

**నల్లగొండ, అక్టోబరు 16( అన్వేషనేత్రం):**



పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహించే సంస్మరణ వారోత్సవాల సందర్భంగా తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ, లఘుచిత్రాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు, లఘుచిత్రాల రూపకర్తలు, పాఠశాల, కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు.

ఫొటోగ్రఫీ, లఘుచిత్రాల పోటీలు

పోలీసు పతాక దినోత్సవం, పోలీసు అమరవీరుల సంస్మరణలో భాగంగా ఈ నెల 21 నుంచి 31 వరకు నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని ఫొటోగ్రఫీ, లఘుచిత్రాల పోటీలు చేపడుతున్నారు. అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి విపత్తుల సమయంలో అందించే సేవలు, పోలీసుల కీర్తిప్రతిష్ఠలను చాటిచెప్పే అంశాలపై 2025 అక్టోబరు నుంచి 2026 అక్టోబరు వరకు తీసిన మూడు ఫొటోలను, మూడు నిమిషాల నిడివి మించని లఘుచిత్రాలను పోటీకి పంపించాలి. ఆసక్తి గలవారు తమ ఫొటోలు, లఘుచిత్రాల డిజిటల్ ప్రతులను ఈ నెల 28వ తేదీలోగా హ్ట్టృజూం://టశీతీఎం.స్త్రశ్రీవ/స్త్రఎజూూాఎఎౌఖీతీబ్ఘచీ=దీఖీ6 లింక్ ద్వారా నమోదు చేయాలి.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పోలీసు పతాక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులకు 'సైబర్ నేరాల నివారణలో పోలీసులు, పౌరుల పాత్ర', 'మాదకద్రవ్యాల ముప్పు.. నివారణలో పోలీసుల పాత్ర, వాటికి విద్యార్థులు ఎలా దూరంగా ఉండాలి' అనే అంశాలను కేటాయించారు. డిగ్రీ, పీజీ విద్యార్థులు 'సామాజిక మాధ్యమాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర', 'తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర' అనే అంశాల్లో ఏదో ఒకదానిపై వ్యాసం రాయవచ్చు. విద్యార్థులు తమ వ్యాసాలను ఈ నెల 26వ తేదీలోగా హ్ట్టృజూం://టశీతీఎం.స్త్రశ్రీవ్/నివఖఖంఎౌబ5ూఖీౌఖీఎ7 లింక్ ద్వారా సమర్పించాలి. ముందుగా తమ పేరు, విద్యార్హత, ఇతర వివరాలను నమోదు చేసి, కాగితంపై రాసిన వ్యాసాన్ని చిత్ర రూపంలో లేదా పీడీఎఫ్ ఫైల్‌గా అప్‌లోడ్ చేయాలి. వ్యాసం 500 పదాలకు మించకూడదు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడంతోపాటు, జిల్లా స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేస్తారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న ఈ పోటీలను విద్యార్థులు, ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు.

## మహిళా పోలీసు సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 16 ( అన్వేషనేత్రం): సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం మహిళా పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, చిన్నారుల సమక్షంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. నరసింహ ఉత్సవాలను ప్రారంభించి, మహిళా పోలీసు సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మహిళా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి వేడుకలు సిబ్బంది మధ్య ఆత్మీయతను, ఐక్యతను మరింత పెంపొందిస్తాయని తెలిపారు. పోలీస్ సిబ్బంది అందరూ ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలని, పరస్పర సహకారంతో విధులు నిర్వహిస్తూ సంతోషంగా జీవించాలని ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. మహిళా పోలీసు సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడంతో జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ తరఫున జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు. అందరూ సంతోషంగా జీవించాలని కోరారు.

ఈ కార్యక్రమం నందు అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, డిఎస్పి నరసింహ చారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్, జానయ్య, మహిళా సూపరింటెండెంట్ లు సబితా రాణి, శ్రీదేవి, మహిళా ఎస్ఐ లు ఝాన్సీ రాణి, తేజస్విని, మహిళా సిబ్బంది అరుణ, కవిత, జ్యోతి, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# పంజాబ్ కింగ్స్‌కు భారీ షాక్

పీఎల్ సీజన్?కు ప్రారంభానికి ముందే పంజాబ్ కింగ్స్?కు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు సపోర్టింగ్ స్టాఫ్?లో నుంచి జేమ్స్ హోప్స్, బ్రాడ్ హెడిన్ తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు తమ నిర్ణయాన్ని ఈ ఇద్దరూ ఫ్రాంచైజీ మేనేజ్?మెంట్?కు తెలియజేశారు. వీళ్ల నిష్క్రమణను పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ అధికారికంగా ధ్రువీకరించింది. ఈ మేరకు 'థాంక్స్' పోస్టు చేసింది. 'మీ జ్ఞానానికి, అభిరుచికి డ్రెస్సింగ్? రూమ్?లోని జ్ఞాపకాలకు ధన్యవాదాలు' అంటూ ఈ ఇద్దరితో ఉన్న ఫొటోను షేర్ చేసింది. గత రెండు సీజన్లలో రికీ పాంటింగ్ నేతృత్వంలో జేమ్స్ హోప్స్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్?గా బాధ్యతలు నిర్వర్తించగా, బ్రాడ్ హాడిన్ ఫీల్డింగ్ కోచ్?గా పనిచేశారు. ?రెండేళ్ల కిందట దిల్లీ క్యాపిటల్స్ నుంచి హెడ్ కోచ్ రికీ పాంటింగ్‌తో పాటు హోప్స్ పంజాబ్ కింగ్స్ జట్టుతో చేరాడు. ఇక హాడిన్ 2022 సీజన్? నుంచి పంజాబ్?తో ట్రావెల్ చేస్తున్నారు. అయితే పాంటింగ్ ఫ్రాంచైజీ హెడ్ కోచ్?గా బాధ్యతలు తీసుకున్న తర్వాత హెడిన్?ను అదే స్థానంలో కొనసాగించారు. ఈ కోచింగ్ స్టాఫ్? బృందం 2025లో పంజాబ్? ఫైనల్?కు చేరడంలో కీలక పాత్ర పోషించింది. అయితే ఈ ఇద్దరూ ఐపీఎల్?ను వీడి ఆస్ట్రేలియా డొమెస్టిక్ క్రికెట్ లీగ్? టోర్నమెంట్?కు వెళ్లనున్నారు. ఆసీస్ డొమెస్టిక్?లోని క్వీన్స్‌లాండ్, బిగ్?బాష్?లోని బ్రిస్బేన్ హీట్ జట్లకు హాప్స్?హెడ్? కోచ్?గా నియమితులు కానున్నారని తెలిసింది. అలాగే న్యూ సౌత్? వేల్స్? జట్టుకు హెడిన్ ఛార్జ్? తీసుకోనున్నారు. ?అందుకే ఈ ఇద్దరూ ఐపీఎల్?ను వదులుకుంటున్నారు. ఈ ఇద్దరి కంటే ముందుగానే పంజాబ్ బౌలింగ్ కోచ్ సైరాజ్ బహుతులే కూడా పంజాబ్ కింగ్స్‌ను విడిచిపెట్టాడు. అతడు భారత పురుషుల జట్టు కోచింగ్ బృందంలో చేరాడు. దీంతో తదుపరి ఐపీఎల్ సీజన్‌కు ముందు పాంటింగ్ సహాయక సిబ్బందిలో కనీసం మూడు ఖాళీలను పంజాబ్ ఫ్రాంచైజీ భర్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్?కు సారథిగా ఉన్నాడు. అతడు కెప్టెన్సీ అందుకున్న తొలి సీజన్ (2025)లోనే జట్టును ఫైనల్ దాకా తీసుకెళ్లాడు. టైటిల్ ఫైట్?లో ఆర్సీబీతో పంజాబ్ ఓడిపోయి రన్నరప్?తో సరిపెట్టుకుంది. ఇక గత సీజన్? ప్రారంభంలోనూ పంజాబ్ అదరగొట్టింది. తొలి ఏడు మ్యాచ్?ల్లో ఆరింట నెగ్గి ఈసారి కూడా ఫైనల్? చేరేలా కనిపించింది. కానీ ఆ తర్వాత ఆడిన ఏడింట్లో కేవలం ఒక మ్యాచ్?లోనే విడయం సాధించింది. దీంతో ఆ జట్టు ఐదో స్థానానికి పరిమితమైంది. ?

# పంత్?పై మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ విమర్శలు




**భారత స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ రిషభ్ పంత్‌పై మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. అతడు టెస్టుల్లో రాణిస్తున్నప్పటికీ వైట్? బాల్ క్రికెట్?లో మాత్రం స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడని అన్నాడు. ఇటీవల కాలంలో వన్డేలు, టీ20లు, చివరికి ఐపీఎల్‌లో కూడా ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ ఘోరంగా విఫలమయ్యాడని అభిప్రాయం వ్యక్తం చేశాడు. అయితే ప్రస్తుతం స్వదేశంలో వెస్టిండీస్‌తో భారత్? వైట్?బాల్ సిరీస్?లో తలపడుతున్న క్రమంలో అతడు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "వైట్ బాల్ క్రికెట్?లో రిషభ్ పంత్ గణాంకాలు చూస్తే నాకు నిజంగా ఆశ్చర్యంగా ఉంది. వన్డే, టీ20, ఐపీఎల్? ఇలా ఎందులోనూ తన స్థాయికి తగ్గట్లుగా ఆడలేకపోతున్నాడు.**

ఇది నాకు ఒక చిక్కుముడిలా అనిపిస్తుంది. అందుకే నాకు ఓ అవకాశం లభిస్తే, అతడి సమస్యను పరిష్కరించాలని అనుకుంటున్నాను" అని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో జరిగిన పాడ్‌కాస్ట్‌లో పార్థివ్ పటేల్ పేర్కొన్నాడు. అయితే ఇదే సందర్భంలో వన్డేల్లో రాణించాలంటే రిషభ్ ఏయే అంశాల్లో మెరుగుపడాలో పార్థివ్ పటేల్ ప్రస్తావించాడు. ఈ ఫార్మాట్‌లో కేవలం భారీ షాట్లు ఆడే పవర్ గేమ్ వర్కౌట్ కాదని అన్నాడు. అతడు విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ మాదిరిగా భారీ ఇన్నింగ్స్‌ను నిర్మించడం, అందుకు తగ్గ స్ట్రాటజీని పంత్ నేర్చుకోవాలని అభిప్రాయపడ్డాడు. "వన్డే క్రికెట్‌లో ఒక టెంపో అవసరమని నేను భావిస్తాను. కేవలం ఫోర్లు, సిక్సర్లు కొట్టడమే కాదు. సింగిల్స్ తీసే సామర్థ్యం, ??అలా చేయాలనే ఉద్దేశం కూడా ఉండాలి. కోహ్లీ, గిల్ బ్యాటింగ్ చేసే విధంగా ఈ రెండూ అవసరం. అక్కడే అతను ఆ టెంపోను అందుకోవాలి. అయితే రెండో కీపర్‌గా ఎంపికైనప్పుడు జట్టులో మీపై ఫోకస్ ఉండదు. అదే సమయంలో ఇషాన్ కిషన్ లాగా ఎవరైనా డొమెస్టిక్? క్రికెట్‌లో అద్భుతంగా రాణించినప్పుడు, ఆ స్థానంలో ఇంకొకరిని తీసుకుంటారు. జట్టులో రెండో వికెట్ కీపర్‌గా ఉండడం ఎంత కష్టమో నాకు తెలుసు" అని పార్థివ్ పటేల్ అన్నాడు. అయితే ఇదే సమయంలో టెస్టుల్లో పంత్ ఆటతీరును పార్థివ్ మెచ్చుకున్నాడు. ఈ సుదీర్ఘ ఫార్మాట్?లో ఆకట్టుకుంటున్నాడని అన్నాడు. "టెస్టుల్లో మాత్రం పంత్ ఆకట్టుకుంటున్నాడు. ఆ ఫార్మాట్?లో భారత్?కు బుమ్రా ఎంత ముఖ్యమే అతడూ అంతే. ఈ ఫార్మాట్?లో పంత్? టీమ్‌ఇండియా విజయాల్లో అనేకసార్లు కీలక పాత్ర పోషించాడు. అయితే రెడ్ బాల్ క్రికెట్?లో అతడు ఆడే విధానంపై విమర్శలు రావడం సహజమే. కానీ, టెస్టుల్లో అతడి సక్సెస్ రేట్ బాగుంది. అందుకే సుదీర్ఘ ఫార్మాట్?లో పంత్ మనకు ఎక్స్-ఫ్యాక్టర్ అవుతాడు""కేవలం బ్యాటింగే కాదు, అతడి వికెట్ కీపింగ్ నైపుణ్యాలకు తగినంత గుర్తింపు లభించడం లేదని నేను భావిస్తున్నాను. వృద్ధిమాన్ సాహాలో ఉన్నంత టెక్నిక్?లు పంత్?లో కనిపించకపోవచ్చు. కానీ పంత్ క్యాచ్?లు మిస్ చేయడం అనేది చాలా అరుదు. కఠినమైన పిచ్‌లపై కూడా అతడు నిలకడ చూపిస్తాడు. ఒకవేళ అతడు ఔటైనప్పుడు విమర్శిస్తే, సిక్సర్లు బాదినప్పుడు పొగిడే హక్కు కూడా మనకు లేదు. ఒక కంప్లీట్ ప్యాకేజీగా, వికెట్ కీపర్ బ్యాటర్‌గా టెస్టుల్లో అతడు నిస్సందేహంగా భారత్?లో బెస్ట్ ప్లేయరే" అని పార్థివ్ వ్యాఖ్యానించాడు. ప్రస్తుతం టీమ్‌ఇండియా వైట్ బాల్ జట్టులో పంత్? భాగంగా లేడు. అతడు విండీస్?తో టీ20 సిరీస్?కు ఎంపికవ్వలేదు. అతడు టీమ్‌ఇండియా తరఫుల చివరిసారిగా 2024 జులైలో టీ20 మ్యాచ్ ఆడాడు. ఇక ఇదే ఏడాది ఆగస్టులో వన్డేల్లో బరిలోకి దిగాడు. ఆ తర్వాత జట్టులో చోటు కోల్పోయాడు. ప్రస్తుతం టెస్టుల్లోనే ఎంపికవుతున్నాడు. ఇక పంత్ రీసెంట్?గా ఇరానీ కప్‌లో ఆడాడు. రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుకు కెప్టెన్?గా వ్యవహరించిన అతడు బ్యాటింగ్?లో విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్?లో బ్యాటింగ్ చేసిన అతడు 10 పరుగులకే ఔటయ్యాడు. 2018లో అంతర్జాతీయ క్రికెట్?లో అడుగుపెట్టిన పంత్ ఇప్పటిదాకా 31 వన్డేలు, 76 టీ20లు, 52 టెస్టులు ఆడాడు. ఇందులో వన్డే, టీ20ల్లో గణాంకాలు ఆశించిన మేర లేవు. వన్డేల్లో కేవలం 871 పరుగులు చేయగా, పొట్టి ఫార్మాట్?లో 1209 రన్స్ ఉన్నాయి. ఇందులో ఒకే ఒక్క వన్డే సెంచరీ ఉంది. అదేసమయంలో టెస్టు గణాంకాలు బాగున్నాయి. 90 ఇన్నింగ్స్?ల్లో 43 సగటుతో 3725 పరుగులు చేశాడు. ఇందులో 8 శతకాలు ఉన్నాయి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# 'ది ప్యారడైజ్' వసూళ్లే సాక్ష్యం..

### నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ

సినిమా రివ్యూలకు, బాక్సాఫీస్ కలెక్షన్లకు ప్రత్యక్ష సంబంధం ఉండదని సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన నాని పీరియడ్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విజయాన్నే ఇందుకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రానికి మిశ్రమ, నెగెటివ్ రివ్యూలు వచ్చినా వసూళ్లు నిలకడగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తమ్మారెడ్డి, "ది ప్యారడైజ్ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఒక్క భారత మార్కెట్లోనే రూ.120 కోట్ల వరకు రాబట్టింది. సినిమాను అధిక ధరలకు కొనుగోలు చేసిన బయ్యర్లు ప్రస్తుతం నష్టాల నుంచి బయటపడుతున్నారు. నైజాం ఏరియా డిస్ట్రిబ్యూటర్లు లాభాల్లోకి అడుగుపెట్టారు" అని వివరించారు. "రివ్యూలకు, వసూళ్లకు సంబంధం లేదని నేను మొదటి నుంచి చెబుతున్నాను. ఒకవేళ నెగెటివ్ రివ్యూల ప్రభావం నిజంగా ఉంటే, సినిమా వసూళ్లు వెంటనే పడిపోవాలి. కానీ ఈ చిత్రం రూ.100 కోట్ల మార్కును దాటి ఇప్పటికీ నిలబడింది" అని తమ్మారెడ్డి వ్యాఖ్యానించారు. సినిమాపై ఉద్దేశపూర్వకంగా నెగెటివ్ ప్రచారాలు జరిగాయని తాను భావించడం లేదని, కానీ డబ్బులిచ్చి ఒక సినిమాను దెబ్బతీయడం మాత్రం మహా పాపమని ఆయన అన్నారు. ప్రేక్షకుల ఆదరణ ఉన్నప్పుడు విమర్శలు, పైరసీ వంటివి సినిమా విజయాన్ని ఆపలేవని ఆయన అభిప్రాయపడ్డారు.

# రచితా రామ్ బుగ్గలు గిల్లిన అభిమాని

కన్నడ స్టార్ హీరోయిన్, 'డింపుల్ క్వీన్'గా పేరుగాంచిన రచితా రామ్‌కు తన పుట్టినరోజు వేడుకల్లో ఒక అభిమాని నుంచి ఊహించని, ఆసక్తికరమైన అనుభవం ఎదురైంది. సెల్ఫీ తీసుకున్న ఆనందంలో ఓ యువకుడు ఆమె బుగ్గలు గిల్లగా, రచిత ఏమాత్రం కోపగించుకోకుండా చిరునవ్వుతో స్పందించి తన అభిమానుల మనసు గెలుచుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా రచితా రామ్ తన పుట్టినరోజును అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అక్టోబర్ 3న అర్ధరాత్రి నుంచే బెంగళూరులోని ఆర్‌ఆర్ నగర్‌లో ఉన్న ఆమె నివాసం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. ఆమె నటించిన పాత్రల భారీ కటౌట్లతో ఆ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది. అభిమానుల ప్రేమకు స్పందించిన రచిత, వారితో కలిసి ఫొటోలు దిగుతూ సందడి చేశారు. ఈ క్రమంలోనే ఓ యువకుడు సెల్ఫీ తీసుకున్న తర్వాత ఆప్యాయంగా ఆమె రెండు బుగ్గలను గిల్లాడు. ఈ అనూహ్య పరిణామానికి రచిత ఒక్క క్షణం ఆశ్చర్యపోయినా, వెంటనే తేరుకుని నవ్వేశారు. అభిమాని అత్యుత్సాహాన్ని ఆమె సానుకూలంగా తీసుకోవడం అందరినీ ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భాగంగా, గాయకుడు సునీల్ ఆమె కోసం ప్రత్యేకంగా స్వరపరిచిన 'అచ్చు మెచ్చు రచ్చు' అనే పాటను ఆలపించడం మరో విశేషం. అభిమానుల ప్రేమకు భావోద్వేగానికి గురైన రచిత, మైక్ అందుకుని ప్రసంగించారు. "మీరు అరవాల్సిన పనిలేదు, మీకోసం నేను అరుస్తాను" అంటూ, సరైన మార్గంలో డబ్బు సంపాదించాలని, ఇతరులకు సహాయం చేయాలని అభిమానులకు సూచించారు.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434